జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
సోమవారం | 12 | మే. 2025 | పేజీలు 4

# ఎర్రగడ్డతండాలో మురళీ నాయక్ కు ఘన నివాళులు



**కూసుమంచి, మే 11 (ప్రజా జ్యోతి)** : ఇండియా పాకిస్తాన్ బోర్డర్ లో జరిగినటువంటి కాల్పులలో వీరమరణం పొందిన బంజారా ముద్దుబిడ్డ మురళి నాయక్ కు ఎర్రగడ్డ తండా గ్రామంలో యువకులు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించడం జరిగింది.హా హావారి ఆత్మకు శాంతి చేకూర్చాలనిహాదేశం కోసం తన ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా యుద్ధంలో పాల్గొని చివరకు పాకిస్తాన్ చేతిలో మరణించడం చాలా బాధాకరం అయినప్పటికీ, ఎంత ధైర్యంతో ముందుకు వెళ్లిన మురళి నాయక్ కు దేశం రుణపడి ఉంటుందని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని ప్రకటిస్తున్నాం ఈ కార్యక్రమంలోహాగ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.



- మండలకేంద్రంలో యథేచ్ఛగా కబ్జాల పర్వం
- రూ.కోట్ల విలువైన భూమిపై డేగల కన్ను
- అధికారులకు ఫిర్యాదు చేసినా చర్యలు శూన్యం..?
- చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు..!
- శెనగకుంట కబ్జాలపై కదలికలేని అధికారులు
- అదే అదనుగా పాగా వేస్తున్న కబ్జారాయుళ్లు

**కూసుమంచి, మే 11 (ప్రజా జ్యోతి)** : కూసుమంచి మండలకేంద్రంలోని శెనెగకుంట రోజురో జుకూ కుశించుకుని పోతుందనడంలో ఏమాత్రం అతిశయోక్తిలేదు. శెనెగకుంట ఖమ్మం, సూర్యా పేట ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న చిన్న కుంట. ఈ కుంట విస్తీర్ణం రికార్డుల ప్రకారం సర్వే నంబర్ 201లో 37 ఎకరాల, 15 గుంటలు. ప్రస్తుతం ఈ కుంట విస్తీర్ణం 20 నుం చి 22 ఎకరాలు కూడా ఉండదంటే నమ్మాలి.


# కుశించుకుపోతున్న శెనెగకుంట..!?

వివరాలు 4లో



# మంత్రి శ్రీనివాసరెడ్డి విస్తృత పర్యటన

**నేలకొండపల్లి, మే 11 ప్రజా జ్యోతి** : రాష్ట్ర రెవిన్యూ, గృహా నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం పర్యటించారు. తొలుత మండలం లోని శంకరగిరితండా గ్రామంలో శ్రీ సీతారాముల విగ్రహా ప్రతిష్ట మరియు ద్వజస్థంభ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నారు. దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంత్రి కి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం మంగాపురంతండాలో నూతన వధువరులను ఆశ్వీరదించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, నాయకులు కొడాలి గోవిందరావు, భద్రయ్య, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల అంజిని, వంగవీటి నాగేశ్వరరావు, వెంకన్న, బొందయ్య. ధీరావత్ భాలాజీ, భూక్య సీతా నాయక్, భూక్య గోబ్రియా , భూక్య చిన్న నాయక్, తేజావత్తు కోటేశ్వరరావు ,దండా పుల్లయ్య, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.





## స్వగ్రామానికి సేవ చేయటం సంతోషంగా ఉంది

### లక్ష్మీ కన్ స్ట్రక్షన్స్ అధినేత వట్టి కొండ శ్రీనివాసరావు



**తల్లాడ, మే 12 ( ప్రజా జ్యోతి న్యూస్)** : జన్మభూమికి, స్వగ్రామానికి సేవ చేయటం సంతోషంగా ఉందని లక్ష్మీ కన్ స్ట్రక్షన్స్ అధినేత, అన్నారుగూడెం గ్రామానికి చెందిన వట్టికొండ శ్రీనివాసరావు అన్నారు. హైదరాబాదులో ప్రముఖ కాంట్రాక్టర్ గా ఉంటున్న శ్రీనివాసరావు ఆదివారం అన్నారు గూడెం గ్రామంలో జరిగే యలమంచి వెంకటయ్య కుమారుని వివాహానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన స్వగ్రామం కావడంతో స్నేహితుని కుమారుని వివాహానికి హాజరైనట్లు తెలిపారు. గ్రామంలో సాయిబాబా దేవాలయానికి, అంకమ్మ మహాలక్ష్మమ్మ దేవాలయానికి లక్ష చొప్పున రెండు లక్షలు రూపాయలు అందించినట్లు వెల్లడించారు. రానున్న రోజుల్లో కూడా తన వంతు సహాయంగా గ్రామ ప్రజలకు అందిస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన పలువురిని కలిసి ఆప్యాయంగా పలకరించారు.

## గోపాలపేటలో బుగ్గవాగు బ్రిడ్జికి నిధులు మంజూరు చేయాలని ఎంపీ, ఎమ్మెల్యేకు వినతి

**తల్లాడ, మే 11 (ప్రజా జ్యోతి న్యూస్)** : తల్లాడ మండలంలోని గోపాలపేట గ్రామంలో గోపాలపేట నుండి మేడేపల్లి రోడ్డు వరకు బుగ్గవాగు మీద బ్రిడ్జి, మూడు కిలోమీటర్లు మెటల్ రోడ్డుకు 4 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయాలని ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురామిరెడ్డి, సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్ కు నాయకులు, రైతులు ఆదివారం వినతిపత్రం అందించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొమ్మినేని వెంకటేశ్వరరావు కె.వి ఆధ్వర్యంలో గ్రామ నాయకులు, రైతులు వినతిని అందించారు. బ్రిడ్జి లేకపోవడంతో రైతులు, స్థానికులు తీవ్ర అవస్థలు పడుతున్నారని వినతిలో పేర్కొన్నారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని నిధులను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. స్పందించిన ఎంపీ, ఎమ్మెల్యే నిధులు మంజూరయ్యే విధంగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ నల్లమోతు మోహన్ రావు, తెదేపా తల్లాడ మండల అధ్యక్షుడు కూచిపూడి వెంకటేశ్వరరావు, నాయకులు పేరసాని వెంకటేశ్వర్లు, రాయల సీతారామారావు, గోవిందు శ్రీనివాసరావు ట్రాక్టరు, అమరనేని సత్యనారాయణ, పిన్ని హరీష్, తాళ్లూరు ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

**రఘునాధపాలెం, (ప్రజా జ్యోతి)** : రఘునాధపాలెం మండలం చిమ్మపుడి గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో పలు కుటుంబాలు చేరిక కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు చూసి మండల ఆత్మకమిటి చైర్మన్ దిరాశాల వెంకటేశ్వర్లు మండల కన్వీనర్ దీప్లా నాయక్, గ్రామశాఖ అధ్యక్షులు పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పుతున్న జోనేబోయిన పాపయ్య సమక్షంలో ఆదివారం కాంగ్రెస్ దశరధ రవి,షేక్ షరీఫ్, మహ్మద్ రజబ్అలీ దుండేటి నాగిరెడ్డి, పలు కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరాయి. ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షులు పాపయ్య నాయకులు మాట్లాడుతూ... ప్రజలకు చెప్పిన హామీల ప్రకారం ఆరు గ్యారెంటీలను క్రమబద్ధంగా అమలు చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు తో రఘునాధపాలెం మండలంలోని గ్రామాలు అభివృద్ధి ప్రదాత మంత్రి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోటేరు నరసింహారెడ్డి, ఎర్ర కర్ణాకర్ రెడ్డి, మారం కరుణాకర్ రెడ్డి, గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులలో దరఖాస్తు చేసుకోవాలి

### అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

### భూ భారతి చట్టంతో భూ సమస్యలు వేగంగా పరిష్కారంలి

### బోనకల్ మండలం ఎల్. గోవిందాపురం గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించి, దరఖాస్తులు స్వీకరించిన అదనపు కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి)** : స్థానిక భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని, గ్రామాల్లో చేపడుతున్న రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకోవాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఆదివారం అదనపు కలెక్టర్, బోనకల్ మండలం ఎల్. గోవిందాపురం గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సులో పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు. సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకుంటున్న రైతులతో సమస్యలు అడిగి తెలుసుకుని, భూ భారతి చట్టంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావానికి తావునీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి చట్టాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, ముటేషన్, నిషేధిత భూములు, ఆర్ఓఆర్ మార్పులు చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. రైతులకు, అధికారులకు సులభంగా అర్థం అయ్యేలా సామాన్య, గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి చట్టం ఉందన్నారు. హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు భూ భారతి లో అవకాశం ఉందన్నారు. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందన్నారు. భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించిన మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు చేయవచ్చున్నారు. భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టంలో రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని తెలిపారు. భూదార్ కార్డుల జారీ జరుగుతుందన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం లభిస్తుందని తెలిపారు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని, మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి, ఎవరైనా ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దుచేసే అధికారం చట్టంలో ఉందన్నారు. హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉంది రికార్డులో లేనివారు హక్కుల రికార్డులోనమోదు.చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరం లోగా దరఖాస్తు చేసుకోవాలని అదనపు కలెక్టర్ అన్నారు. ఎల్. గోవిందాపురం గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సులో రైతుల నుండి భూ సమస్యలకు సంబంధించి (69) దరఖాస్తులు స్వీకరించి, రశీదులు ఇచ్చారు. భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో భాగంగా మండలంలోని కలకోట గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో అధికారులు భూ సమస్యలకు సంబంధించి 200 దరఖాస్తులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బోనకల్, మధిర మండల తహసీల్దార్లు ఏ. పున్నంచందర్, రాంబాబు, ఆర్ఐ లు మైథిలి, నవీన్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడలో లక్ష్మీ గణపతి రియల్ ఎస్టేట్ నూతన కార్యాలయం ప్రారంభం

### ప్రారంభించిన రాయల గోవింద రావు, శ్రీనివాసరావు



**తల్లాడ, మే 11 (ప్రజా జ్యోతి న్యూస్)** : ఖమ్మం జిల్లా తల్లాడ పట్టణంలోని కల్లూరుకు వెళ్లే రోడ్ లో నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ లక్ష్మీ గణపతి రియల్ ఎస్టేట్స్ కన్సల్టెన్సీ నూతన కార్యాలయాన్ని ఆదివారం ప్రారంభించారు. తల్లాడ పట్టణానికి చెందిన ప్రముఖ బంగారు వ్యాపారి రాయల గోవిందరావు, విప్పా శ్రీనివాసరావు చేతులమీదుగా ప్రారంభించారు. రియల్ ఎస్టేట్ ఏజెంట్లు కొల్లూరి వెంకట్ పొన్నం కృష్ణయ్య బోనాసి శ్రీనివాసరావు శివలంకి అప్పారావు ఆధ్వర్యంలో కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గోవిందరావు, శ్రీనివాసరావు మాట్లాడుతూ వ్యాపారంలో నమ్మకంగా ఉండి దినదిన అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అనంతరం రియల్ ఎస్టేట్ ప్రతినిధులు మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా వెంచర్లలో స్థలాలు కొనడంతో పాటు అమ్మి పెట్టడం జరుగుతుందని తెలిపారు. వీటితోపాటు ప్రైవేటు భూములు కూడా అమ్ముట కొనిపెట్టటం జరుగుతుంది అన్నారు. భూములు పరంగా ఏ సమస్య ఉన్నప్పటికీ తమ కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొమ్మినేని వెంకటేశ్వరరావు కె.వి, నల్లమోతు మోహన్ రావు, కూచిపూడి వెంకటేశ్వరరావు, గుంటుపల్లి వెంకటయ్య, పొన్నం వెంకటేశ్వరరావు, సూదా హనుమంతరావు, గోవిందు శ్రీనివాసరావు ట్రాక్టర్, వేమిశెట్టి నాగన్న, గోవిందు మురళి, గుమ్మ నరేష్, పిన్ని హరీష్, ఆదినారాయణ, స్థానిక పట్టణ ప్రముఖులు, నాయకులు పాల్గొన్నారు.

## అమరవీరులకు అశ్రు నివాళులు

### ఆర్.పి.వి. సంస్థ ఫౌండర్ సయ్యద్ సాదిక్ అలి




**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి)** : స్థానిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని సత్యసాయి జిల్లా, గోరంట్ల మండలం, కల్లితండాకు చెందిన మురళీ నాయక్ బాల్యంలోనే దేశభక్తిని సొంతం చేసుకుని, భారత సైన్యంలో చేరి దేశానికి సేవలందించారని,దేశం కోసం తన ప్రాణాలను అర్పించిన మురళీ నాయక్, సబ్ ఇన్స్పెక్టర్ ఇంతియాజ్ ల త్యాగం ముస్లిం మైనార్టీ, గిరిజన సమాజానికి చిరస్మరణీయంగా నిలుస్తుందని రాజ్యాంగ పరిరక్షణ వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు, ఫౌండర్, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలి అన్నారు.. ఆదివారం ఖమ్మం జిల్లా లోని సంస్థ జాతీయ కార్యాలయంలో భారత్, పాకిస్తాన్ యుద్ధ భీకర పోరులో అమరులైన వారికి అశ్రు నివాళులు అర్పిస్తున్నామని ఆయన అన్నారు . దేశ రక్షణ కోసం తన ప్రాణాలను అర్పించిన ఎస్ ఐ. ఇంతియాజ్, గిరిజన జవాన్ మురళీ నాయక్ వీర మరణం పట్ల తమ కమిటీ ప్రగాఢ సంతాపం ప్రకటిస్తుందన్నారు. పాక్ బలగాలు జరిపిన నిర్వీర్యమైన కాల్పుల్లో జమ్మూ కాశ్మీర్‌లో భారత జవాన్‌గా సేవలందిస్తున్న ఎస్ ఐ.ఇంతియాజ్ , మురళీ నాయక్ ప్రాణాలు కోల్పోయిన విషయం ప్రతి భారతీయుడి హృదయాన్ని తాకిందన్నారు. దేశ భద్రత కోసం ప్రాణత్యాగం చేయడం యావత్ భారత సమాజం గర్వకారణంగా భావిస్తుందని ఆయన మీడియాకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ బాధ్యులు డాక్టర్ నజీరుద్దీన్, రాజ్యాంగ పరిరక్షణ వేదిక 59వ డివిజన్ అధ్యక్షులు ఎస్ కే. జలీల్, గౌస్, హుస్సేన్, సోను తదితరులు పాల్గొన్నారు.

# మూగ జీవాలకు పండ్లు అందజేత


## ఎంపీ వద్దిరాజు ఎమ్మెల్సీ మధు, బీఆర్ఎస్ సీనియర్ నేత దిండిగాల

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక ఆకలితో నఖనఖలాడుతున్న మూగజీవాలకు (కోతులు) రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు దిండిగాల రాజేందర్ తదిత రులు ఆహారాన్ని పండ్లు అందించారు.అడవుల్లో పండ్లు, ఫలాలు దొరకని పరిస్థితులు తలెత్తడంతో కోతులు ఆకలితో అలమటిస్తూ ఆహారాన్ని వెతుక్కుంటూ రోడ్లపైకి రావడం జరుగుతున్నది.కాగా,ఎంపీ రవిచంద్ర, ఎమ్మెల్సీ మధు, బీఆర్ఎస్ నాయకుడు రాజేందర్ తదితరులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం దాసుతండాలో మాజీ ఎమ్మెల్యే హరిప్రియ-హరిసింగ్ ఇంట్లో జరిగిన శుభ కార్యానికి హాజరై ఖమ్మం తిరిగి వస్తుండగా రోళ్లపాడు అటవీ ప్రాంతంలో రోడ్డుపై ఆగి కోతులకు అరటి పండ్లు,పుచ్చ కాయలు,నీళ్లు అందించి వాటి ఆకలిని, దాహార్తిని తీర్చి పుణ్యం మూట కట్టుకున్నారు.ఎంపీ రవిచంద్ర ఖమ్మం-ఇల్లందు-కొత్తగూడెం మార్గంలో తరుచూ రాకపోకలు సాగిస్తుంటారు.ఈ సందర్భాలలో ఎంపీ



రవిచంద్ర తన కారులో అరటి పండ్ల గెలలు వేసుకుని వచ్చి ఆ మూగ జీవాలకు ఆహారాన్ని అందించి వాటి ఆకలి తీరుస్తుంటారు.ఇదేమాదిరిగా ఆదివారం ఎంపీ వద్దిరాజు ఎమ్మెల్సీ మధు, బీఆర్ఎస్ సీనియర్ నేత దిండిగాల తదితరులతో కలిసి వాటికి ఆహారాన్ని అందించి తమ విశాల హృదయాన్ని,దయాగుణాన్ని మరోసారి చాటుకున్నారు.

# నూతన వధువును ఆశీర్వదించిన బొడ్డు వెంకటేశ్వరరావు



**తల్లాడ, మే 11 (ప్రజా జ్యోతి న్యూస్) :** కల్లూరు మండలంలోని పడమర లోకారం గ్రామానికి చెందిన ఇజ్జగాని శ్రీనివాసరావు, పద్మావతి దంపతుల కుమార్తె రేవతి వివాహం ఆదివారం గ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బొడ్డు వెంకటేశ్వరావు హాజరై నూతన వధువుకు అక్షింతలు వేసి దీవించారు. నిండు నూరేళు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

# చల్లా నరేందర్ రెడ్డి గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరైన మంత్రి పొంగులేటి, ఎంపీ ఆర్ఆర్ఆర్



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానికఖమ్మం నగర కాంగ్రెస్ నాయకులు చల్లా రామకృష్ణ రెడ్డి సోదరుడు చల్లా నరేందర్ రెడ్డి ముస్తఫా నగర్ లో అత్యాధునిక హంగులతో నూతనంగా గృహాన్ని నిర్మించుకున్నారు. ఈ సందర్భంగా ఆదివారం నిర్వహించిన గృహ ప్రవేశ కార్యక్రమానికి తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. చల్లా నరేందర్ రెడ్డికి అభినందనలు తెలిపి పట్టు వస్త్రాలను కానుకగా అందించారు. అనంతరం వారి ఆతిథ్యాన్ని స్వీకరించారు.



# నెల నెలా వైద్య శిబిరం విజయవంతం

## 138 మంది రోగులకు వైద్య సేవలు

**నేలకొండపల్లి, మే 11 ప్రజా జ్యోతి :** సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు అమరజీవి నూతక్కి గంగాధరరావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయంలో జరిగిన 29వ నెల నెలా వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ వైద్య శిబిరంలో 138మంది రోగులకు డాక్టర్లు వైద్య సేవలు అందించారు. వైద్య శిబిరంలో షుగర్, బీపీతో పాటు ఇతర సాధారణ జబ్బులకు డాక్టర్లు పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించారు. శరత్ మాక్సివిజన్ ఖమ్మం వారిచే 25 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. బీపీ షుగర్ వ్యాధులకు నెలకు సరిపడా మందులను కేవలం 100 రూపాయలకే అందించారు. ఈ సందర్భంగా ఎన్జీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు మాట్లాడుతూ వైద్య శిబిరానికి ప్రతి నెల ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందన్నారు. సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై పోరాటాలకే పరిమితం కాకుండా సేవా కార్యక్రమాలను కూడా మరింత విస్తృతంగా చేపట్టాలనే లక్ష్యంతో ప్రతి నెల వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వైద్య సేవలు అందించిన డాక్టర్ కొల్లి అనుదీప్ ఎండీ జనరల్ మెడిసిన్, డాక్టర్ కురెల్లి పవన్ కళ్యాణ్ ఎంబీబీఎస్ , వాలంటీర్లకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.హాబీపీ చెక్ చేసి, మాత్రలు వేసుకునే



విధానంలో సేవలందించిన గ్రామీణ వైద్యులు బండారుపల్లి నాగేశ్వరరావు, బండి నాగేశ్వరరావు ప్రభుత్వాసుపత్రి ల్యాబ్ టెక్నీషియన్ ఈగ అనిల్ కుమార్, వసుంధర ఒకేషనల్ విద్యార్థులకు, ఎన్జీఆర్ ఫౌండేషన్ తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నా మన్నారు. వైద్య శిబిరానికిహావచ్చిన వారికి గెల్లా జగన్మోహన్ రావు దంపతులు అల్పాహార వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్జీఆర్ ఫౌండేషన్హాకోశాధికారి గుడవర్తి నాగేశ్వరరావు, సభ్యులు కట్టెకోల వెంకటేశ్వర్లు, దండా సూర్యనారాయణ, కొంగర నారాయణరావు, ఎస్.కె జమాల్ పాషా, వాలంటీర్ సేవలు అందించినవారు వల్లంచెట్ల భాస్కరరావు, ఏలూరి కోదండ రామారావు, దండా సైదారావు, అబ్దుల్ రహీం, ఈగ వసుంధర, బి హారిక, సామాల మల్లికార్జున్, డి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ ఒక్కరూ ఉన్నత శిఖరాలు చేరుకోవాలన్నదే నా ఆకాంక్ష

## దేవుణ్ణి కూడా అదే కోరుకున్నా...!

## తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

## శంకరగిరి తండాలో శిఖర, ధ్వజ ప్రతిష్టా మహొత్సవానికి హాజరు

**నేలకొండపల్లి, మే 11 ప్రజా జ్యోతి :** ప్రతీఒక్కరూ ఉన్నత శిఖరాలు చేరుకోవాలన్నదే తన ఆకాంక్ష అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. నేలకొండపల్లి మండలం శంకరగిరి తండాలో జరిగిన శ్రీ సీతారామ లక్ష్మణ, ఆంజనేయ, శిఖర, ధ్వజ ప్రతిష్టా మహొత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... ప్రజలందరూ ఎల్లప్పుడూ సుభిక్షంగా ఉండాలని, వివిధ రంగాల్లో ఉన్న వారందరినీ ఉన్నత శిఖరాలకు చేర్చాలని దేవుణ్ణి కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం మంగాపురం తండా తదితర ప్రాంతాల్లో జరిగిన వివాహ వేడుకల్లో మంత్రి పొంగులేటి పాల్గొన్నారు. నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని నూతన వధూవరులను ఆశీర్వదించి పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు.





## ఎస్.ఆర్ అండ్ బి.జి.ఎన్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పాలీసెట్-2025 పరీక్ష

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** పాలిటెక్నిక్ కళాశాలల్లో చేరడానికి కామన్ ఎంట్రన్స్ టెస్ట్, పాలీ సెట్ -2025 మంగళవారం జరగనున్నదని ,ఎస్.ఆర్.బి.జి.ఎన్.ఆర్ కళాశాల ప్రిన్సిపాల్, ఖమ్మం నగర పాలీ సెట్ కోఆర్డినేటర్ డా.మొహ్మద్ జాకిరుల్లా, ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1గంట30నిముషాలవరకు ప్రవేశ పరీక్ష జరుగుతుందని వెల్లడించారు.ఖమ్మం నగరంలో ఎస్.ఆర్.బి.జి.ఎన్.ఆర్ కళాశాల లో 800 మంది, స్వర్ణ భారతి ఇంజనీరింగ్ కళాశాల లో500, కవితా మెమోరియల్ డిగ్రీ కళాశాల లో500,దరిపల్లి అనంతరాములు ఇంజనీరింగ్ కళాశాల లో 500,డీ.ఆర్.ఎస్.డిగ్రీ కళాశాలలో504 మంది విద్యార్థులు మొత్తం 5 కేంద్రాల్లో 2804 మంది విద్యార్థులు పాలీ సెట్ కు హాజరుకానున్నారని తెలిపారు.అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని వెల్లడించారు. ఎండల తీవ్రత ధృష్ట్యా దూర ప్రాంత విద్యార్థులు ఉదయం 9గంటలవరకు, తమకు కేటాయించిన పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు.హాల్ టికెట్, ఆధార్ కార్డు తో పాటు,హెచ్.బి, పెన్సిల్, బ్లూ,బ్లాక్ పెన్ వెంట తీసుకురావాలని తెలిపారు.

## వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

**కూసుమంచి ఎంఈవో రాయల వీరస్వామి**



**కూసుమంచి, మే 11 (ప్రజా జ్యోతి) :** ప్రభుత్వం విద్యా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కూసుమంచి ఎంఈవో రాయల వీరస్వామి తెలిపారు. ప్రభుత్వం కూసుమంచి ఉన్నత పాఠశాల, కూసుమంచి కేజీబీవీలలో శిక్షణ శిబిరాలు ఏర్పాటుకు ఉత్తర్వులు ఇచ్చిందని పేర్కొన్నారు. సోమవారం నుంచి ప్రారంభించి 15 రోజుల పాటు నిర్వహించనున్నట్లు తెలిపారు. సమీపంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా మెళకువలు నేర్చుకోవాలన్నారు. ఈ శిబిరాల్లో క్రీడలు, డ్యాన్సులు, డ్రాయింగ్ , స్పోకెన్ ఇంగ్లీషు తదితర అంశాలపై తర్ఫీదు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.

## పూర్వ విద్యార్థుల సందడి..!

**నేలకొండపల్లి, మే 11 ప్రజా జ్యోతి :** మండలం లోని చెరువుమాధారం జిల్లా పరిషత్ పాఠశాల కు చెందిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 2005-06 సంవత్సరం కు చెందిన పదో తరగతి బ్యాచ్ కు చెందిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఆటా, పాటలతో సందడి చేశారు. గురువులను ఘనంగా సన్మానించారు. గత స్మృతులను గుర్తు చేసుకుని పాఠశాల ఆవరణ అంతా కలియతిరిగారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# కుశించుకుపోతున్న శెనెగకుంట..!?

**కూసుమంచి, మే 11 (ప్రజా జ్యోతి) :** కూసుమంచి మండలకేంద్రంలోని శెనెగకుంట రోజురోజుకూ కుశించుకుని పోతుందనడంలో ఏమాత్రం అతిశయోక్తిలేదు. శెనెగకుంట ఖమ్మం, సూర్యాపేట ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న చిన్న కుంట. ఈ కుంట విస్తీర్ణం రికార్డుల ప్రకారం సర్వే నంబర్ 201లో 37 ఎకరాలు, 15 గుంటలు. ప్రస్తుతం ఈ కుంట విస్తీర్ణం 20 నుంచి 22 ఎకరాలు కూడా ఉండదంటే నమ్మాలి. ఈ కుంట ఆనుకుని ఉన్న రైతులు, తమ భూములకు ఆనుకుని ఉన్న ప్రభుత్వ కుంటలో గత పదిహేను సంవత్సరాలుగా ఏడాదికి కొంత, ఏడాదికి కొంత ఆక్రమించుకుంటూ వచ్చారనేది వాస్తవం. మరి ఇంత జరుతుగున్నా నీటిపారుదల శాఖ అధికారులు కానీ, రెవెన్యూ అధికారులు కానీ నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం వెనుక ఆంతర్యమేందో అర్థం కాని, అంతుపట్టని విషయం. ఇంతజరుగుతున్న క్రమంలో ఇటీవల కాలంలో మండలకేంద్రంలో పేరుపొందిన వ్యాపారి సుమారు 30 గుంటల శెనెగకుంట భూమి ఆక్రమించాడని ఆరోపణలు వచ్చాయి. దీంతో రెవెన్యూ అధికారులు సదరు భూ యజమాని భూమి సర్వే చేసి ఆక్రమించిన భూమి వదిలేసి హద్దులు గుర్తించారు. మండలకేంద్రంలో పేరు పొందిన వ్యక్తి తననెవరూ ఏమీ చేయలేరని, అధికారులు గుర్తించిన హద్దు రాళ్లను పెకిలించి తీసిపారేసి, మరలా తాను ఎంతవరకైతే ఆక్రమించదలచాడో అక్కడే రాళ్లు పాతించాడు. దీంతో స్థానిక ప్రజలు శెనెగకుంట ఆక్రమణలు తొలగించి, హద్దులు గుర్తించి, కబ్జాకు గురికాకుండా చూడాలని సంబంధిత అధికారులను, మంత్రి పొంగులేటిని కోరుతున్నారు.

**తహసీల్దార్ వివరణ.**

శెనెగకుంట కబ్జాలపై తహసీల్దార్ కరుణ శ్రీని వివరణ కోరగా శెనెగకుంట విషయంలో మా సిబ్బంది రెవెన్యూ హద్దులు గుర్తించాం. ఇంకా కొంత తేల్చాల్సి ఉంది. నీరు ఉండడంవల్ల వెళ్లలేక పోయాం. నీటి పారుదలశాఖ అధికారులు ఎఫ్టీఎల్ (ఫుల్ ట్యాంకు లెవెల్) ఎక్కడవరకు తేల్చితే.ఆ ప్రకారం రెవెన్యూ హద్దులలోకి ఎవరైనా, ఎంతటివారైనా ఉంటే వెంటనే స్వాధీనం చేసుకుంటాం. ఎఫ్టీఎల్ పరిధి తేల్చేటప్పుడు సంబంధిత అధికారులతో సంయమనం చేసుకుని కబ్జాలను నివారిస్తాం అని తెలిపారు.

## మాతృ మూర్తులందరికి శుభాకాంక్షలు తెలిపిన ఓబీసీ వైస్ చైర్మన్ హారిక నాయుడు



**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** భూమి మీద పుట్టిన రోజూ నుండి మాటలు రాని సమయము లో మొదటి గురువు, దైవం అమ్మే సృష్టిలో అమ్మ స్థానని ఎవరు భర్తీ చేయలేరు. ఒక్క అమ్మ మాత్రమే భర్తీ చేయగలదు. ఎందుకంటే పుట్టిన నాటినుండి పెద్దయ్యేదాకా తప్పులు చేసిన వాటిని సరిచేసుకుంటూ ఆమె తనలోనే బాధని ఎవరికి చెప్పుకోలేక తణుకు తానే బాధను దాచుకొని కుటుంబ భారం మోస్తూ నిర్ణయాలను మార్చుకొని కుటుంబాన్ని సక్కదిద్దటంలో పిల్లలని పెంచడంలో ప్రేమ,ఆప్యాయత కలగలిపి ప్రేమ అనురాగం చూపే మాతృమూర్తి అమ్మ. ఇలాంటి అమ్మకు ఏదో ఒక రోజు కాకుండా ప్రతిరోజు అమ్మని ప్రేమగా చూడాలి అమ్మ అన్న పదానికి అర్థం ఉంటుంది. ఎందరో తల్లులు తమ మాతృత్వాన్ని చాటుకుంటూ ప్రత్యక్ష దైవంగా కొనియాడబడుతున్నారని అలాంటి మాతృ హృదయ మహిళల అందరికి మాతృ దినోత్సవ సందర్భంగా రాష్ట్ర ఓబీసీ ఉప చైర్మన్ హారిక నాయుడు శుభాకాంక్షలు తెలియజేశారు.

## మాతృ మూర్తులందరికి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** సృష్టిలో అమ్మ స్థానని ఎవరు భర్తీ చేయలేరు. ఒక్క అమ్మ మాత్రమే భర్తీ చేయగలదు. సృష్టిలో అమ్మకు మించిన దైవం లేదు.ఎందుకంటే పుట్టిన నాటినుండి పెద్దయ్యేదాకా తప్పులు చేసిన వాటిని సరిచేసుకుంటూ ఆమె తనలోనే బాధని ఎవరికి చెప్పుకోలేక తణుకు తానే బాధను దాచుకొని కుటుంబ భారం మోస్తూ నిర్ణయాలను మార్చుకొని కుటుంబాన్ని సక్కదిద్దటంలో పిల్లలని పెంచడంలో ప్రేమ,ఆప్యాయత కలగలిపి ప్రేమ అనురాగం చూపే మాతృమూర్తి అమ్మ. ఇలాంటి అమ్మకు ఏదో ఒక రోజు కాకుండా ప్రతిరోజు అమ్మని ప్రేమగా చూడాలి అమ్మ అన్న పదానికి అర్థం ఉంటుంది.ఎందరో తల్లులు తమ మాతృత్వాన్ని చాటుకుంటూ ప్రత్యక్ష దైవంగా కొనియాడబడుతున్నారని అలాంటి మాతృ హృదయ మహిళల అందరికి మాతృ దినోత్సవ సందర్భంగా ఖమ్మం జిల్లా మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఉపాధ్యాయులకు 5 రోజుల శిక్షణా తరగతులు

**జిల్లా స్థాయి శిక్షణ తరగతులు తొలి విడత 13 నుంచి ప్రారంభం**

**ఖమ్మం జిల్లా విద్యా శాఖాధికారి , సామినేని సత్యనారయణ**

**ఖమ్మం ప్రతినిధి, (ప్రజా జ్యోతి) :** స్థానిక జిల్లాలోని ఉపాధ్యాయులకు వేసవి శిక్షణా తరగతులు, జిల్లా స్థాయి శిబిరాలు ఈ నెల 13 నుంచి ప్రారంభం కానున్నాయి. ఇవి ఈ నెల 17 వరకు కొనసాగుతాయి. రెండవ దశ తరగతులు 20 నుంచి, మూడవ దశ తరగతులు 27 నుంచి ప్రారంభం కానున్నాయి. ఐదు రోజుల చొప్పున నిర్వహించే ఈ శిక్షణా తరగతులు మూడు విడతలుగా, మూడు వారాల పాటు జరుగ నున్నాయి. ఇందుకు సంభందించి జిల్లా విద్యా శాఖ కార్యాచరణ ప్రణాళికను, షెడ్యూల్ను సిద్ధం చేసింది.మొదటి విడత 13 నుంచి 17 వరకు ఉపాధ్యాయుల మొదటి విడత జిల్లా స్థాయి శిక్షణ తరగతులు ఈ నెల 13 నుంచి ప్రారంభం కానున్నాయి. ఇందులో ఎస్.ఎ %-% ఇంగ్లీష్- 326 ఎస్.ఎ గణితం %- 453 %ఎస్.ఎ సోషల్- 436 సబ్జెక్టుల టీ చర్స్, మండల స్థాయి రిసోర్స్ పర్సన్లు %-% 168 ఏ8 మండలానికి (తెలుగు -2, ఇంగ్లీషు - 2, గణితము-2 %ы% పరిసరాల విజ్ఞానం-2 ), స్పెషల్ ఎడ్యుకేషన్ టీ చర్స్, ఐఆర్పీలు- 62 పాల్గొనాల్సి ఉంటుంది.మొదటి బ్యాచ్ కి మమతా రోడ్డు లోని హార్వెస్ట్ పబ్లిక్ స్కూల్ నందు ఏర్పాటు చేసిన శిక్షణ కేంద్రములో తరగతులు జరుగనున్నాయి.12న సంసిద్ధత సమావేశం ఉపాధ్యాయుల శిక్షణ తరగతుల ప్రారంభానికి ముందు అనగా ఈ నెల 12న కోర్సుల కో ఆర్డినేటర్లు, రిసోర్స్ పర్సన్స్ తో సంసిద్ధత సమావేశం నిర్వహించనున్నారు. ఇందులో, తరగతులకు తగిన ఏర్పాట్లు చేసుకోవడం, తరగతుల సక్సెస్కు సం బంధించి తీసుకోవాల్సిన చర్యలు తీసుకోవడం తదితర విషయాలను చర్చించనున్నారు. ఇందులో, ఆయా కోర్సుల కో ఆర్డినేటర్లు, రిసోర్స్ పర్సన్లు పాల్గొంటారు.శిక్షణా తరగతులలో అంశాలు ఐదు రోజుల పాటు నిర్వహించనున్న ఈ తరగ తుల్లో పలు అంశాలు బోధించనున్నారు. కంటెంట్ ఎన్ రీచ్మెంట్, డిజిటల్ ఎడ్యుకేషన్, ఆర్టిఫీసియల్ ఇంటెలిజెన్సీ, లైఫ్ స్కిల్స్, లెర్నింగ్ అవుట్ కమ్స్ తదితర విషయాలు ఉన్నాయి.ఎవరికీ మినహాయింపు లేదు.డీఈవో సామినేని సత్యనారయణ ఈ నెల 13 నుంచి ఉపాధ్యాయులకు వేసవి శిక్షణా తరగతులు ప్రారంభం కానున్నాయి.షెడ్యూల్ ప్రకారం ప్రతి ఉపాధ్యాయుడు, ఉపాధ్యాయురాలు పాల్గొనాలి. ప్రతి రోజు ఉద యం 9.30 గంటల లోపు ట్రైనింగ్ సెంటర్కు చేరు కోవాలి. కేంద్రంలోని కోర్సు డైరెక్టర్ కు రిపోర్ట్ చే యాలి. ప్రతి ఉపాధ్యాయుడు ఉదయము, సాయంత్రము తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ అప్లికేషన్ నందు జియో టాగ్ ఆన్లైన్ హాజరు నమోదు చేయవలసి ఉంటుంది. వర్కింగ్ లంచ్, స్నాక్స్,టి అందజేయ బడతాయి . శిక్షణ విజయవంతముగా పూర్తిచేసిన ఉపాద్యాయులు ఆన్లైన్ సర్టిఫికేట్ డౌన్ లోడ్ చేసుకొని సర్వీస్ రిజిస్టర్ నందు నమోదు చేసుకోవలసి వుంటుంది. ఈ శిక్షణల నుండి ఎవరికీ మినహాయింపు లేదని ఖమ్మం జిల్లా విద్యాశాఖ అధికారి సామినేని సత్యనారయణ వెల్లడించారు.